

# టీజింగ్ గాల్స్

— జి.పి. రామచంద్ర

టెన్త్ దాకా అమ్మాయిలు లేని స్కూల్‌లో చదవటంవల్ల కాలేజీలు నాకు అమ్మాయిలతో పరిచయాలు లేవు. పరిచయమా? అసలు ఆ ఊహ వస్తేనే వణుకుపుడుతుంది. అలాంటిది ఇంటర్‌లో చేరాక క్లాస్‌లో అంతమంది అమ్మాయిలను చూసేసరికి గాభరాపుట్టింది. కాని తప్పదుకదా.

కాలేజీ తెరిచి రెండు వారాలు కావస్తున్నా నాకు ఎవరూ ఫ్రెండ్స్ కాలేదు. పుస్తకాలు తప్ప వేరే వేటినీ పట్టించుకోని నాకు మొదటి నుంచీ స్నేహితుల సంఖ్య తక్కువే. వున్న ఇద్దరు మిత్రులూ స్కూలువాళ్ళే. అందులో ఒకడి కాలేజీ వేరే. ఇంకొకడి కాలేజీ ఇదే అయినా గ్రూపు వేరే కావటంతో కలవటం తక్కువ.

ఒకరోజు కాలేజీలోకి ప్రవేశిస్తుండగానే ఓ అమ్మాయి నన్ను విసురుగా గుద్దుకుంది. చేతిలో పుస్తకాలన్నీ కిందపడిపోయాయి. అది చూసి ఆ అమ్మాయి–

"ఏమిటే పెద్ద హీరోననుకుంటున్నావా? అమ్మాయిలకు అప్పుడే డాష్‌లు ఇస్తున్నావు. ఏం కళ్ళు కన్పట్టంలేదా? తల అంత కిందికి వంచుకొని, ఆడపిల్లలా నడవకపోతే కాస్త తలెత్తి నడవవచ్చుకదా! రేపట్నుంచన్నా కాస్త మనుషులను చూసి నడు" అని ఓ లాంగ్ డోస్ ఇచ్చి వెళ్ళింది.

ఆ అమ్మాయి ఇచ్చిన షాక్ నుంచి తేరుకొని క్లాస్‌లోకెళ్ళాను. మర్నాడు– గేటు దగ్గరికొచ్చేసరికి ఆటోమేటిక్‌గా తల ఎత్తాను.

"వెరీగుడ్" అని పక్కనుంచి వినిపించేసరికి అటు తిరిగి చూశాను. నిన్నటి అమ్మాయి అక్కడ నిలబడి వుంది. ఆ అమ్మాయితో పాటు మరో ఇద్దరు అమ్మాయిలు వున్నారు. వాళ్ళు నన్ను చూసి నవ్వుకుంటున్నారు. గబగబా అక్కడి నుంచి వెళుతూంటే విన్పించాయి "చాలా స్ట్రాంగ్‌గా తిన్పించినట్టున్నావుకదే" అని.

రెండు రోజుల తర్వాత మళ్ళీ అలాంటి సంఘటనే జరిగింది. ఈసారి క్లాస్‌రూంలోకి టర్న్ తిరుగుతూండగా ఆ అమ్మాయే డాష్ తగిలింది.

ఈసారి నా పై ప్రాణాలు పైనే పోయాయి. నన్నుగా చేతులు వణకటాన్ని ఆ అమ్మాయి కూడా గమనించి వుంటుంది.

"ఏమిటే ... హీరోగారు డాష్‌లపైన డాష్‌లు ఇచ్చేస్తున్నారు. అంది. కాని ఈసారి తగలటంలో నా పొరపాటు ఏమీలేదని నాకు నిశ్చయంగా తెలుసు. కానీ దోషిగా నిలబడింది మాత్రం నేనే. అందుకే –

"సారీ అండీ!" అన్నాను అక్కణ్నుంచి వీలైనంత త్వరగా బైటపడ్దామని.

"థ్యాంక్స్" అని వెళ్ళిపోయింది. ఆ రెస్పాన్స్‌కు స్టన్నయ్యాను. అయితే 'బ్రతుకు జీవుడా' అని వెళ్ళిపోయాను.

ఇంట్రువెల్ అప్పుడు గ్రౌండ్‌లోకెళ్ళాను.

"ఏయ్! ముద్దబ్బాయ్ ఇట్రా" అన్న పిలుపుకు గిరుక్కున వెనక్కి తిరిగాను. అక్కడ ఆ ముగ్గురు అమ్మాయిలు ఠీవిగా నిల్చొని వున్నారు.

ఇపుడు మళ్ళీ ఈ పిలుపేమిటో అర్థం కాలేదు. అదీకాక వాళ్ళు నన్ను పిలిచిన పేరుకు నాకు చాలా ఉక్రోషమొచ్చింది.

"ఏమిటే పిలుస్తుంటే సీక్కాడు, ఇట్రా" అంది ఇంకో అమ్మాయి.

మనసులో ఓ పక్క భయంగానే వున్నా వెళ్ళాను.

"ఇంతకీ మ[illegible] క్లాసు?" అడిగిందా అమ్మాయి.

చెప్పాను మెల్లగా.

"మరి మా క్లాసేది" అంది.

# రూ 1,725/- విలువైన కైనెటిక్ మిక్స్ బహుమతికి అర్హమైన కథ!

తెల్లమొహమేశాను. వాళ్ళు ఏ క్లాసో నాకెలా తెలుస్తుంది?

"ఇదిగో! రోజా క్లాసుకొస్తున్నావా?"

"వస్తున్నా" నన్నట్టు తలూపాను.

"మరి క్లాసులో మమ్మల్ని ఎపుడూ చూళ్ళేదా?" అంది కాస్త గొంతు పెంచి. బిత్తరపోయాను. నిజంగా వాళ్ళు నా క్లాసే అని తెలీదు నాకు.

"ఎపుడూ ఆ పుస్తకాల్లోనే తలదూర్చి వుంటే నీకు క్లాసులో ఎవరుండేది ఎలా తెలుస్తుంది పాపం..."

"ఇదిగో చెప్తున్నా రోజా క్లాసులో అలా తలకాయను పుస్తకాల్లో దూర్చేసి వుంచావో బుర్రకాయ్ బద్దలుకొట్టేస్తా జాగ్రత్త" అంది.

ఆ అమ్మాయి అలా అనటం నాకేమాత్రం నచ్చలేదు. అసలు వాళ్ళెవరు అని నన్నలా శాసించడానికి! కళ్ళలో నీళ్ళు తిరగటాన్ని వాళ్ళు చూడకుండా ఆపుకున్నాను.

"ఇదిగో చూడూ అలా తల భూమినే చూస్తుంటుందేం. ఏవన్నా భూమిలో ధనాన్ని పారేసుకున్నావా?" అంది.

" ఇంకేదో అనబోతుండగా బెల్ మోగింది 'నన్ను రక్షించడానికా' అన్నట్టు.

అందరూ క్లాసులోకెళ్ళి పోయారు.

సాయంత్రం డాబాపై అటు ఇటు పచార్లు చేస్తూ చదువుకుంటున్నాను. ఇంతలో-

"హాయ్! ముద్దబ్బాయ్!" అనే పిలుపుకు ఉలిక్కిపడ్డాను. కాలేజీలో వినిపించే స్వరం- ఇప్పుడు మా డాబాపైకెలా వచ్చిందా అని చూశాను.

ఎదురింటి మేడపైనించి ఆ అమ్మాయి నవ్వుతూ నడుంమీద చేతులుంచుకొని నిలబడి వుంది.

ఎండిన బట్టలు తీస్తున్న అమ్మ ఇటు తిరిగేలోపుగా గబగబా కిందికి దిగిపోయాను. 'ఎంతలో ఎంతటి ప్రమాదం తప్పింది. అమ్మ కనుక చూసుంటే ఈ విషయం నాన్నతో చెప్పేదే!'

ఒక్కసారిగా ఆ అమ్మాయిపై విపరీతమైన కోపం వచ్చింది.

మర్నాడు కాలేజీ గ్రౌండ్‌లో కూర్చొని వున్నాను. పక్కన అలికిడైతే తిరిగి చూశాను.

ఆ అమ్మాయి ... గుండె కడుపులోకి జారినట్లయింది. చటుక్కున నా పక్కన కూర్చుంది.

"ఇదిగో ముద్దబ్బాయ్ ..."

చటుక్కున "నా పేరు ముద్దబ్బాయ్ కాదు. హరీష్!" అన్నాను బిగ్గరగా. ఎన్నాళ్ళ ఉక్రోషమో పుడు…త్తిపోతోంది.

"ఓహ్! నీకు మాటలు కూడా వచ్చే. నీ పేరు హరీషో గిరీషో కానీ నీవిలా వుండేంతకాలం నీ పేరు ముద్దబ్బాయ్ లేదంటే మొద్దబ్బాయ్ అంతే.

"సరే! నీ పేరు చెప్పావు కాబట్టి నా పేరు చెప్తున్నా బాగా గుర్తుంచుకో సుకన్య నా పేరు ...


చూడూ నేనంత మంచి అమ్మాయిని కాదు. పేరొక్కటే సుకన్య ... ఏం చిన్న పిలిచేసరికి డాబాపై నుంచి దిగిపోతావా...? చూస్తా ఈరోజెలా దిగిపోతావో. ప్రతి సాయంత్రం నీవు నాతో కబుర్లు చెప్పి తీరాల్సిందే. గుర్తుంచుకో నేను మళ్ళీ మళ్ళీ చెప్పను" అని అక్కణ్ణుంచి వెళ్ళిపోయింది.

ఉక్రోషంగా పుస్తకాలను విసిరికొట్టాను.

* * *

"ఇదిగో ముద్దు! ఇది తీసుకో!"

అంత హఠాత్తుగా సుకన్య, ఆమె ఫ్రెండ్స్ ఇద్దరూ ఎదురుగా నిలబడేసరికి అదిరిపడి చూశాను.



చిన్నగా మడతపెట్టిన చీటీ వున్న చేతిని నా ముందుకు చాచి వుంది.

"ఏ ... ఏమిటిదీ?" మాట తడబడింది.

"ప్చ్! నత్తి కూడా వుంది" అంది పక్కనున్నమ్మాయి జాలిగా.

"ఏం చెపితేకానీ తీస్కోవా? ఇది లవ్‌లెటర్. చాలా"

ఉలిక్కిపడ్డాను ఆ మాటినేసరికి.

"చాలా బాగా రాశావు కవిత్వం. మొదట ప్రిన్సిపాల్ కిద్దామనుకున్నాను. కానీ ఏదో నీపై ప్రేమతో ఇవ్వటంలేదు. చదివి రేపు – ఆహా! కాదు – సాయంత్రం డాబాపైకొస్తావుగా అప్పుడు చెప్పు" అని నా చేతిలో చీటీ వుంచి వెళ్ళిపోయారు.

నేను రాయని ప్రేమలేఖను నేను చదివి నా అభిప్రాయం చెప్పమంటుందేం? అంతా అయోమయంగా వుంది. అంతకంటే భయం కూడా వుంది.

సాయంత్రం అవుతుందంటేనే భయంగా వుంది. అంతదాకా ఆ చీటీ విప్పి కూడా చదవలేదు.

మరి డాబాపైకెళ్ళకుండా వుందామా అంటే అదో పెద్ద తప్పు. కాబట్టి ఎలాగో డాబా ఎక్కాను. అప్పటికే వచ్చి కూర్చొని వుంది వాళ్ళింటి మేడమీద.

కళ్ళు జ్యోతుల్లా వెలుగుతున్నాయి. టెన్షన్ వల్ల పెదవులు అదురుతూ వున్నాయి. ఆకాశంలోని అరుణవర్ణం నుంచి కాస్త ఆ అమ్మాయి ఆరంజ్‌కలర్ పంజాబి డ్రెస్‌లో కలిసిపోయినట్లుంది. గాలికి జుట్టులోంచి తప్పించుకున్న వెంట్రుకలు కొన్ని మొహంపై కదులుతూన్నాయి. అర్ధచంద్రాకారంలో వుండే కనుబొమలు ప్రశ్నిస్తున్నపుడు కాస్త పైకిలేచి సంధించిన విల్లులా అయి చూడముచ్చటేస్తుంది. అయినా ఎప్పుడూ వుండే అల్లరిమొహంతో, చేతిలో రూళ్ళకర్రతో పిట్టగోడమీద కూర్చొని కాళ్ళు వూపుతూ–

"చదివావా!" అని అడిగింది. పెద్దగా అరవకుండానే వినిపిస్తుంది. వాళ్ళింటి మేడకీ మా ఇంటికీ అంత దగ్గర. మధ్యలో చిన్న సందు మా రెండు ఇళ్ళనూ విడగొడుతూ.

లేదన్నట్టు తలూపితే ఎక్కడ ఇంకాస్త గట్టిగా అరుస్తుందోనని మౌనంగా వుండిపోయాను.

నా వాలకాన్ని చూస్తే తెలిసిపోయినట్లుంది ... ఉక్రోషంగా చూసి, కోపంగా చేతిలోని రూళ్ళకర్రను విసిరికొట్టింది. 'ఆగు నీ పని చెప్తా' అన్నట్టు చూసి – వాళ్ళింటి మేడపై పిట్టగోడ కానించి వుంచిన పాత నిచ్చెనను తీసి వాళ్ళింటి మేడ పైనించి మా డాబాపైకి వేసింది – వారధిలాగా. దానిపై నుంచి నన్నే చూస్తూ నడిచివస్తుంటే ఎక్కడ కిందపడుతుందోనని గుండె దడదడలాడింది.


అయితే అంతలోనే వాళ్ళింటివాళ్ళు పైకి వస్తున్న అలికిడికి మధ్యలోనే ఆగిపోయి–

"ఏయ్ మొద్దు! వెంటనే నీవు సాయిబాబా టెంపుల్‌కి రా అక్కడ నీపని పడతా" అని తిరిగి వాళ్ళ మేడపైకి చేరుకొని వారధిలా వేసిన నిచ్చెనను తీసివేయటం; వాళ్ళ ఫాదర్ పైకి రావటం దాదాపుగా ఒకేసారి జరిగిపోయాయి.

వాళ్ళ ఫాదర్‌కి ఏ మస్కా కొట్టిందో ఏమోకాని గుడికి నేను చేరుకున్న పది నిమిషాల్లో వచ్చింది. రాగానే మీదపడి రక్కేసినంత పనిచేసింది.

"ఏమిటి నీవెంటపడి ప్రేమిస్తున్నందుకా నీకంత చులకన? మర్యాదగా నన్ను ప్రేమిస్తున్నానని చెపుతావా లేదా? చెప్పు ఐ లవ్యూ అని చెప్పు. నిజం చెప్పు నీవు నన్ను ప్రేమించటంలేదూ!"

బహుమతులు అందజేస్తున్నవారు

# బాబా చెప్పిన కథలు



## మంచీ – చెడూ

శ్రీ సత్యసాయి మనకు మంచి చెడుల యందు సమభావం వుండాలి అంటారు. స్వామి దగ్గరకు కొన్ని వందల మంది వచ్చి వెడుతూవుంటారు అలా స్వామి చెంతకు వచ్చే కొంత మంది ఇలా అంటూ వుంటారు.

"ఏమిటి స్వామీ, ఎక్కడ చూసినా విపరీతమైన చెడు కనిపిస్తోంది. కలి కంలోకి కూడా మంచి కనిపించడంలేదు. ఇది మాకెంతో బాధను కలిగిస్తూ మమ్మల్ని ఎంతగానో కలవర పెడుతున్నది" అంటూ వుంటారు.

నిజమే. మనలో చాలా మందికి సున్నితమైన మంచి మనస్సు కలవారికి అలానే అనిపిస్తూ వుంటుంది. మనస్సు ఎంతో భారంగా ఆ సమయంలో మారిపోతూ వుంటుంది. దానికి స్వామి ఈ విధంగా సమాధానం చెబుతారు.

"మీరు చూసే వుంటారు. అరటిపండుపై తొక్క వుంది. అది మనకు నిరుపయోగమైనది. పొరపాటున దారిలో కాలిక్రిందకు వచ్చినట్లైన మనం ఎంతో అపాయానికి గురికాక తప్పదు. కాని ఆ తొక్కయే అరటి పండు యొక్క లోపలి భాగాన్ని రక్షించునది. కనుక దానిని చెడుగా భావించకండి. అదే విధంగా దేనినీ చెడుగా భావించకండి. నీకు ఎవరైనా హాని చేసినప్పుడు నీవు తిరిగి వారికి హాని కలిగించిన నీవు కూడా తిరిగి దుర్మార్గుడవు అవుతున్నావు. అలా కాకుండా నీవు ఎంతో సంస్కారవంతమైన సత్ప్రవర్తన కలిగి వున్నట్లైన నీకు హాని చేయువారిపట్ల కూడా సద్భావన కలిగి ప్రవర్తించినట్లైన వారిని సంస్కరించు అధికారం పొందగలవు. ఆ అర్హత కలిగి వుంటావు" అంటారు.

గదిలో దుర్వాసన వున్నట్లైన సాంబ్రాణి పొగవేసినట్లైన దుర్వాసన పోయి గది అంతా స్వచ్ఛమైన పరిమళాన్ని నింపగలవు. అదే విధంగా దుష్కర్మలను కూడా సదుద్దేశంతో పరిశీలించి వాటికితగిన సత్కర్మలతో ప్రతి స్పందించిన చెడు మంచిగా మారుటకు అవకాశం ఏర్పడుతుంది. ఇలా ఈ కాలం అనేది మంచి చెడులకు మధ్యవున్న తారతమ్యం. భుజించునప్పుడు నీవు తీసుకున్న ఆహారం మంచి చేయునదిగానే వుండును. కాని కొంతకాలం (గంటలు) జరిగిన తరువాత అదే ఆహారం మార్పును చెంది విసర్జించబడుచున్నది. అలా కానిచో ఎంతో హానికరంగా భావింపబడుతున్నది.

అయితే సత్యము కాలగతిలో మార్పు చెందక ఎల్లప్పుడూ ఒకటిగానే వుంటున్నది. అందుకని కాలగతి ఊహా జనితమైనది" అంటారు.

మరి కొందరు ఇలా ప్రశ్నిస్తారు." కొందరు మరీ దుర్మార్గులుగా వుండి వారి నేరములు, అతి ఘోరమైనవిగా వుంటాయి. అది ఎలా భరించడం' అని!

దానికి శ్రీ సత్యసాయి ఇలా అన్నారు." ప్రతి ఒక్కరి హృదయాంతరాళములోను భగవంతుడు వుంటాడు. పూర్తిగా ఏ వ్యక్తీ దుర్మార్గుడు కాడు. తల్లీ కొడుకూ ఆస్తి కొరకు కోర్టుకు వెళ్ళ వచ్చు... కాని వారి మధ్య వున్న అనుబంధము చెదరదు.

ఒకరి నొకరు ద్వేషించుకొనే ఇద్దరు వారి గృహముల ద్వారములకు స్వామి పటములను వుంచుకున్నారు. గృహము దేహమునకు ప్రతీక, స్వామి పటము ఆత్మ రూపుడైన భగవంతుని ప్రతీక. ఒక్కొక్కసారి దేహ ప్రవర్తన సరిదిద్దవలసి వుంటుంది. దానికి సక్రమమైన పద్ధతి అవతలి వ్యక్తి యందు ప్రేమ భావన కలిగి వుండటమే! పూర్తి మంచి కలదు కాని, పూర్తి చెడు అంటూ లేదు. అంతర్లీనముగా నున్న దివ్యత్వమును చూసినప్పుడే మంచి చెడులను సమానంగా సూచుట సాధ్యం అవుతుంది" అంటారు శ్రీ సత్యసాయి! ●

నా భుజాలు పట్టి వూపేస్తూ అడుగుతోంది. పరవళ్ళు త్రొక్కి ప్రవహిస్తున్న తుంగభద్రలా వుంది సుకన్య ఉధృతి కూడా.

"చెప్పు ప్రేమిస్తున్నావా లేదా?" ఎప్పుడూ చిలిపిగా, అల్లరిగా నవ్వుతూ కనిపించే ఆమె కళ్ళలో లీలగా కన్నీటి పొర!


ఎప్పటినుంచో వున్న ఉక్రోషం, కోపం–అదీకాక నాచేత బలవంతంగా అన్నీ తనకిష్టమైన పనులు చేయిస్తుండటంతో ఓ విధమైన కసిని ఏర్పరచింది. అందుకే ఎలాగో ధైర్యం చేశాను.

కళ్ళు మూసుకుని "నీవంటే నాకిష్టంలేదు!" అన్నాను కాస్త ఉచ్ఛస్వరాన.

దబ్బున నీళ్ళలో ఏదో పడిన చప్పుడుకు చటుక్కున కళ్ళు తెరిచి చూశాను.

సుకన్య కోనేట్లోకి దుమికింది. అది చూసేసరికి నా మెదడు మొద్దుబారి పోయింది. నేనేం చేస్తున్నానో నాకే తెలీదు. దడేల్మని నీళ్ళలోకి దూకేశాను. దూకిన-తర్వాతకాని తెలియలేదు నాకు ఈత రాదన్న విషయం.

కళ్ళలోకి, ముక్కులోకి, చెవుల్లోకి, నోట్లోకి నీళ్ళు పోతున్నాయి. దేన్నయినా ఆసరాగా పట్టుకుందామన్నా ఏమీ దొరకటంలేదు. అలాగే కొట్టుకుపోతూనే




నీటిలోకి ఓ మునకేసి పైకి తేలాను. ఒక్కక్షణమే అయినా ఉక్కిరిబిక్కిరి అయ్యాను.

చావు నిశ్చయమని తెలిసిపోయింది. ఇంకో మునక ... అంతే ఆ తర్వాత నేనుండను.

చనిపోబోతున్న ఆఖరి క్షణాల్లో వినిపిస్తూంది నా మనస్సుకు – సుకన్య స్వరం – "దు యు లవ్ మీ" అని

"ఎస్. ఐ లవ్ యు ... అవును సుకన్యను తను ప్రేమిస్తున్నాడు. కాని ఇన్నాళ్ళూ తనకీ విషయం తెలీదు.

... లేకపోతే ఆ అమ్మాయి ఎక్కడికి రమ్మంటే అక్కడికెలా వెళ్ళాడు. కాకపోతే ఆ అమ్మాయి అల్లరి పనులతో తనని వుడికించినా ఆ విధమైన ప్రవర్తనను తనూ ఎంజాయ్ చేసేవాడు అంతరాళాల్లో. పైకి కోపాన్ని అభినయించేవాడు. తనకు తెలియకుండానే ఆమెని ప్రేమించటం మొదలుపెట్టాడు. లేకపోతే ఈత రాని తను 'సుకన్య ఎక్కడ మునిగిపోతుందో' అనే భయంతో ఏమీ ఆలోచించకుండా దూకేస్తాడా! కానీ ఏం లాభం అంతా అయిపోయింది. మరణం ఆఖరి క్షణాల్లో మనస్సు నిజాయితీగా ఆలోచిస్తుంది.

అప్పుడు అర్థమయింది ఓ విషయం – కాళ్ళు నేలమీదున్నాయి. నిటారుగా నిల్చుంటే కోనేటిలోని నీళ్ళు మెడవరకే వస్తున్నాయి. సుకన్య నా కాళ్ళమీద నిలబడి వుండటంతో ఊపిరిపీల్చుకుంటోంది. నేను కూడా! ◆